# మనం దేవున్ని ఎలా సేవిస్తున్నాం

## ఒకరికొకరు సేవ చేసుకోవాలని పిల్లలకు బోధించండి

పిల్లల కొరకుద్దేశించబడిన కార్యక్రమాల నుండి దేనినైనా ఎన్నుకోండి.

ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ మత్తయి 25:14-30లోని నమ్మకమైన గృహనిర్వాహకులను గూర్చి చదవాలి లేదా చెప్పాలి.

- మనలో ప్రతి ఒక్కరం ఆయన కొరకు చేయగలిగిన పనిని దేవుడు మనకప్పగిస్తాడు.
- మనమాయన గృహనిర్వాహకులం. ఆయన మనకిచ్చిన ప్రతి అంశం ద్వారా మనమాయనను సేవించాలి.
- మనకివ్వబడిన ప్రతి వరం లేక ప్రతి తలాంతు ఒక “బంగారు నాణెం” అని వివరించండి.



కథ చెప్పిన తర్వాత ఈ ప్రశ్నలడగండి *(ప్రతి ప్రశ్నకు జవాబు ప్రక్కనే సూచించబడింది)*

- తన ముగ్గురు సేవకులకు ఆ యజమాని ఎన్నెన్ని తలాంతులు ఇచ్చాడు? *(15వ వచనము చూడండి.)*
- ఆ ముగ్గురు సేవకులు తమ కివ్వబడిన డబ్బుతో ఏం చేశారు? *(16-18 వచనాలు చూడండి.)*
- తన సేవకులు డబ్బును తెలివిగా వాడినప్పుడు యజమాని ఏమన్నాడు? *(21వ వచనం చూడండి.)*
- సోమరియైన సేవకుడు తన కివ్వబడిన ఒక్క బంగారు నాణెంతో ఏం చేశాడు? *(25వ వచనం చూడండి.)*
- ఆ సేవకునికేం జరిగింది? *(30వ వచనం చూడండి.)*

నమ్మకంగా పనిచేసిన సేవకులు లేదా నిర్వాహకుల కథను నాటికగా ప్రదర్శించండి.

- సహవాసం యొక్క ముఖ్య నాయకున్ని సంప్రదించి ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- పిల్లలతో కలిసి నాటికను సిద్ధపర్చడానికి మీ సమయాన్ని వినియోగించండి.
- కథలోని అన్ని భాగాలను ప్రదర్శించనవసరం లేదు.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడాలి.
- పిల్లలు 15 “నాణాలు” తయారు చేసేలా చూడండి. వారు కాగితం నుండి కత్తిరించవచ్చు కూడ.

**పెద్ద పిల్లలు లేదా పెద్దవారు** క్రింది పాత్రలు ధరించాలి.

**కథకుడు :** కథను సమీక్షించి పిల్లలు ఏం చేయాలో ఏం చెప్పాలో వారికి జ్ఞాపకం చేయాలి.

**యజమాని :** ఒక ప్రయాణం సంచి పట్టుకొని ఉండాలి. చేతిలో 8 నాణాలుండాలి.

**చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.

**నమ్మకమైన మొదటి సేవకుడు, నమ్మకమైన రెండవ సేవకుడు**

**సోమరియైన సేవకుడు** (రాయి కలిగి వుండాలి)

**వ్యాపారులు :** వ్యాపారాన్ని సూచించే వస్తువులు వారి దగ్గరుండాలి. (డబ్బాలు, కాగితాలు మొదలైనవి) వాటితో పాటు ఏడు నాణాలు కూడ ఉండాలి.

## నమ్మకమైన గృహనిర్వాహకులను గూర్చిన నాటిక

**కథకుడు :** మత్తయి 25:14–18 నుండి కథ యొక్క మొదటి భాగం చెప్పి "ఇంటి యజమాని ఏదో చెప్తున్నాడు వినండి" అనాలి.

**ఇంటి యజమాని :** సంచీని భుజానికి తగిలించుకొని "సేవకులారా నేను దూర దేశానికి వెళ్తున్నాను రావడానికి చాలా సమయం పడుతుంది. కాబట్టి నేను వచ్చేదాక మీరు నా సొమ్మును పెట్టుబడి పెట్టండి. రండి దాన్ని మీకప్పగిస్తాను"

ఐదు నాణాలు లెక్కించి మొదటి సేవకుని కివ్వాలి.

రెండు నాణాలు రెండవ సేవకునికివ్వాలి.

ఒక్క నాణెం సోమరియైన సేవకునికివ్వాలి.

**మొదటి సేవకుడు, రెండవ సేవకుడు :** వ్యాపారుస్థుల దగ్గరికెళ్ళి వారి దగ్గర ఉన్నవి కొంటున్నట్టుగా నటించి వారికి తమ నాణాలనివ్వాలి.

**సోమరి సేవకుడు :** చుట్టూ చూస్తూ ఎవరూ చూడడం లేదని నిర్ధారించుకొని తన చేతిలోని నాణాన్ని భూమిలో ఒక రాతి క్రింద పాతిపెట్టినట్టు చేయాలి. ఆ తర్వాత "ఎవరూ దొంగిలించకుండ నా నాణాన్ని పాతిపెట్టాను" అనాలి.

**కథకుడు :** మత్తయి 25:19–23లోని కథ యొక్క రెండవ భాగం చెప్పి "ఇంటి యజమాని ఏం చెప్తున్నాడో వినండి" అనాలి.

**ఇంటి యజమాని :** "నా ప్రయాణం పూర్తిచేసుకొని వచ్చాను. సేవకులారా రండి నేనిచ్చిన బంగారు నాణాలతో ఏం చేశారో చెప్పండి".

**మొదటి సేవకుడు మరియు రెండవ సేవకుడు :** మళ్ళీ వ్యాపార్థుల వద్దకెళ్ళి తమ వద్ద ఉన్న వస్తువులను అమ్మినట్టు నటించాలి.

**వ్యాపారుస్థులు :** సేవకులు అమ్మిన వస్తువులు కొనాలి. "నాకమ్మడానికి మీ వద్ద చాలా వస్తువులున్నాయే, తీరిక లేకుండా ఉన్నారన్న మాట" అని అంటూ మొదటి సేవకునికి 10 నాణాలు రెండవ సేవకునికి నాలుగు నాణాలు ఇవ్వాలి.

**మొదటి సేవకుడు :** యజమాని వద్దకు వచ్చి "అయ్యా నేను వివిధ వస్తువులను కొని అమ్మే వ్యాపారంచేసి నీ డబ్బును రెట్టింపు చేశాను నీవు నాకు 5 నాణాలు ఇచ్చావు కదా ఇవిగో పది నాణాలు".

**రెండవ సేవకుడు :** అయ్యా నేను కూడ రెండు నాణాలతో వ్యాపారంచేసి నాలుగు నాణాలు సంపాదించాను.

**యజమాని :** నమ్మకమైన మంచి దాసులారా చాలా మంచి పనిచేశారు. మీరు కూడ నాతోపాటు ఈ ఇంట్లోనే నివసించండి మరొక సేవకుడేడి?

**కథకుడు :** మత్తయి 25:24–30 నుండి కథ యొక్క మూడవ భాగం చెప్పి " సోమరియైన ఆ సేవకుడేమంటున్నాడో వినండి" అనాలి.

**సోమరియైన దాసుడు :** వెళ్ళి రాయి క్రింద నేలలో దాచిపెట్టిన నాణెం తీసుకొనివచ్చి యజమాని కిచ్చి "అయ్యా ఇదిగో నీవిచ్చిన నాణెం నేను దానితో ఏమీ చేయలేదు. ఎందుకంటే దాన్ని కూడ పోగొట్టుకొంటానేమోనని భయపడ్డాను. అందుకే నేలలో దానిని దాచిపెట్టాను" అనాలి.

**యజమాని :** "సోమరివైన దాసుడా! నేనిచ్చిన నాణాన్ని నీవు ఉపయోగించలేదు. నా ఇంటిని వదిలి వెళ్ళిపో! ఇంకెప్పుడూ రాకు"

**కథకుడు :** నాటిక అయిపోయిందని ప్రకటించి, సహాయపడిన వారికి కృతజ్ఞతలు తెలుపాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే పైన ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దలనడగవచ్చు.

**చర్చించండి :** మనమాయనను సేవించగలుగునట్లు దేవుడు మనకు ఏ వరాలను మరియు ఆశీర్వాదాలను ఇస్తాడో ఉదాహరణలతో చర్చించండి. (పిల్లలు కాని లేదా పెద్దలు గానీ ఉదాహరణలివ్వవచ్చు)

ఐదు బంగారు నాణాల పటం గీసి దాన్ని చూస్తూ పిల్లలను గీయమని చెప్పండి.

- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడాలి.
- పిల్లలు ఆరాధన సమయంలో తాము గీసిన పటాలను పెద్దల ముందు ప్రదర్శించవచ్చు లేదా ఇంట్లో తల్లిదండ్రులకు చూపించవచ్చు.
- దేవుడు మనకిచ్చే వరాలు, ఆశీర్వాదాలు ఆయనను సేవించడానికి ఉపయోగించాలేగాని మన కొరకు నిల్వచేసుకోవడానికి కాదని ఆ నాణాలు సూచిస్తున్నాయని వివరించాలి.



**మత్తయి 6:24 కంఠస్థం చేయండి.**

**పద్యం :** కీర్తనలు 65:4, 5, 9 వచనాలను ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు ఒక్కొక్క వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

**పెద్ద పిల్లలు :** పద్యాలు, పాటలు లేదా నాటికలు వ్రాయవచ్చు. దేవుడు తమకిచ్చిన తలాంతులను వారు ఇతరులకు సేవచేయాడానికి వాడాలి.

**ప్రార్థన :** ప్రియమైన ప్రభువా నీవెంతో దాతృత్వముగలవాడవు. మాకెన్నో తలాంతులను మరియు ఆశీర్వాదాలనిచ్చావు. నీ నామాన ఇతరులకు సేవచేయడంలో నమ్మకంగా ఉండడానికి సహాయంచేయి. మేము నీవిచ్చిన తలాంతులను వాడడంలో విఫలమైతే దయచేసి క్షమించు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net